437) గుండక్రియ

ప॥ అవియు నాకు బ్రథమాచార్యులు । తవిలి యీనెపము మిము దలపించుగాన ॥

చ॥ ధనవాంఛ మతిలోన దగిలినప్పటివేళ । దనుజారి మీమీద దలపు గలుగు ।
పొనిగి భయదుఃఖముల బొరలినప్పటివేళ । పనిపూని మీమీదిభక్తిగలుగు ॥

చ॥ చెలగి పాపములు మించినవేళ హరి మీ- । సలుపునామోచ్చారణంబు గలుగు ।

****************************************************************************************************



****************************************************************************************************

బలిమి భవరోగముల బడలినప్పటివేళ । పలుమారు మీసంప్రార్థనలు గలుగు ॥

చ॥ అన్నిటా దొలగి మిము నెరిగి కొలిచినవేళ । మన్ననలపరిణామంబు గలుగు ।
వున్నతపుశ్రీవేంకటోత్తముడ మిము నెదుట । గన్నయీవేళ సౌఖ్యంబులే కలుగు ॥